ఓపెన్ స్కూల్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 24: పదోతరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఆవిష్కరించారు. డీఈవో వెంకటేశ్వరాచారి, ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ పాపారావు, సమగ్ర శిక్ష అధికారి మాధవరావు, ఎంఈవో వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

'బీఎల్‌వో డ్యూటీ చేయలేము'

తహసీల్దార్‌తో మాట్లాడుతున్న అంగన్‌వాడీ టీచర్లు

టేకులపల్లి, ఆగస్టు 24: బీఎల్‌వో డ్యూటీ చేయలేమని, ఈ బాధ్యతల నుంచి తమను తప్పించాలని కోరుతూ తహసీల్ కార్యాలయంలో ఇప్పటికే ఈ విధుల్లో ఉన్న అంగన్‌వాడీ టీచర్లు శనివారం తహసీల్దార్ నాగభవానికి వినతిపత్రం ఇచ్చారు. ఓటర్ల జాబితా నవీకరణ కోసం మండలంలో 22 మంది అంగన్‌వాడీ టీచర్లకు బీఎల్‌వోలుగా అదనపు బాధ్యతలు అప్పగించారని చెప్పారు. వీటి కారణంగా, తాము అంగన్‌వాడీ విధులు నిర్వహించడం కష్టంగా ఉందని చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకుని, తమను బీఎల్‌వో డ్యూటీ నుంచి తప్పించాలని విజ్ఞప్తి చేశారు. అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, సునీత, మంగమ్మ, లక్ష్మి, స్వర్ణ, బేబీ రాణి, సుగుణ, విజయలక్ష్మి, జ్యోతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చాంబర్‌ఆఫ్ కామర్స్ కార్యవర్గ సమావేశం

భూర్గంపహాడ్ (భద్రాచలం), ఆగస్టు 24: భద్రాచలంలోని ది భద్రాద్రి చాంబర్ ఆఫ్ కామర్స్, ది రైస్ అండ్ కిరాణామర్చంట్స్ అసోసియేషన్ భవనంలో అధ్యక్షుడు చారుగుండ్ల దేవీప్రసాద్ అధ్యక్షతన శనివారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు చారుగుండ్ల దేవీప్రసాద్, కంభంపాటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ భద్రాద్రి చాంబర్ ఆఫ్ కామర్స్ అడహక్ కమిటీ ఏర్పాటు, భద్రాద్రి చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గాన్ని రద్దు ప్రతిపాదన, అడహక్ కమిటీ భద్రాద్రి చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు జరపాలని పలు అంశాలపై చర్చించారు. సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవంగా భద్రాద్రి చాంబర్ ఆఫ్ కామర్స్‌ను రద్దుచేస్తూ తీర్మానం చేశారు. సమావేశంలో పరిమి సోమశేఖర్, చెరుకూరి మల్లికార్జునరావు, కురిచేటి శ్రీనివాసరావు, శ్రీనివాసచక్రవర్తి, పద్మనాభుని రవికుమార్, చారుగుళ్ల శ్రీనివాస్, ఎస్‌కే సలీం, రేపాక రాంబాబు, పల్లంటి దేశప్ప, గొండేల సుధాకర్‌రావు, బచ్చు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సర్వాయి గొత్తి కోయగుంపులో కార్డెన్ సర్చ్

గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ సతీష్‌కుమార్

మణుగూరు టౌన్, ఆగస్టు 24: మణుగూరు మారుమూల గ్రామమైన సర్వాయి గొత్తి కోయగుంపులో శనివారం పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తులకు సహకరించొద్దని, అనుమానితులపై సమాచారం అందించాలని సూచించారు. గ్రామస్తులు పలు సమస్యలు పోలీసులకు వివరించగా, వాటి పరిష్కారానికి ఉన్నతాధికారులతో మాట్లాడి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై మేడ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు

టేకులపల్లి, ఆగస్టు 24: సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో మండలంలోని మద్రాస్ తండా, దంతెల తండా, కోయగూడెం, స్టేషన్ తడికలపూడి, కొండంగులబోడు, ఆశ్రమ పాఠశాల, బోడు హైస్కూల్‌లో సులానగర్ పీహెచ్‌సీ సిబ్బంది శనివారం వైద్య శిబిరాలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.

చండ్రుగొండలో..

చండ్రుగొండ, ఆగస్టు 24: మండలంలోని అయ్యన్నపాలెంలో వైద్య శిబిరాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకం తనూజ నిర్వహించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తోపుడుబండి, సోలార్‌ల్యాంప్ అందజేత

సారపాక, ఆగస్టు 24: రోటరీక్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ సహకారంతో రోటరీక్లబ్ ఆఫ్ రివర్సైడ్ భద్రాచలం ఆధ్వర్యంలో మండలంలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో చిరువ్యాపారులు కొత్తమాసు నర్సింహారావుకు తోపుడుబండి, సోలార్‌ల్యాంప్‌ను 3150 క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ డాక్టర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి శనివారం అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు రమేశ్‌బాబు, కార్యదర్శి సంపత్, కోశాధికారి రాఘవయ్య, దొనకొండ హేమ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి దేవంగి రామచందర్‌రావు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'పచ్చదనం-పరిశుభ్రత'

ఇల్లెందు రూరల్, ఆగస్టు 24: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శనివారం తమ ఆవరణలో 'పచ్చదనం-పరిశుభ్రత' కార్యక్రమం నిర్వహించారు. చెత్తను తొలగించి, మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ రామలింగేశ్వర్‌రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తి జాన్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

ఒరిజినల్ డాక్యుమెంటు పోయినవి

నేను **శేలంరాజేశ్వరావు** S/o.దుర్గారావు, R/o. H.No.5-5-189/243-4టి,సంభానినగర్, ఖమ్మం (అ),ఖమ్మం జిల్లా, నేను ది. 18-08-2024 నాడు ఖమ్మం పాత మున్సిపల్ ఆఫీస్ నుండి ఇంటికి వస్తుండగా మార్గ మధ్యలో నా ఒరిజినల్ **డాక్యుమెంట్:4304/2011** కు సంబంధించి ఒరిజినల్ లింక్ **డాక్యుమెంట్ : 5635/1993** పోయినవి. దొరికిన వారు పై అడ్రస్‌కు అందచేయగలరు.

Cell :9885484607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 24: 1969 తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని ఆ ఉద్యమకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేజీఎస్ మాథ్యూస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బస్టాండ్ సెంటర్‌లోని టీబీజీకేఎస్ కార్యాలయంలో శనివారం ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇస్తామని ఇప్పటి సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ, దానిని ఇప్పటివరకూ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. జయరాజ్, రాంచందర్, వీరస్వామి, గౌస్, లక్ష్మీనారాయణ, కామేశ్వరరావు, యాదగిరి, సాంబయ్య, సత్యనారాయణ, సైలేందర్ పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్

మాట్లాడుతున్న ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్

భూర్గంపహాడ్ (భద్రాచలం), ఆగస్టు 24: రాష్ట్రంలో 35 తెగలు ఉన్న గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. శనివారం ఐటీడీఏలో విలేకరులతో మాట్లాడారు. ట్రైకార్ పథకం ద్వారా గిరిజనులకు వివిధ రకాల చిన్నతరహా పరిశ్రమలు స్థాపించి జీవనోపాధి కల్పించేందుకు రూ.426 కోట్లు కేటాయించడం జరిగిందని, ఇప్పటికే రూ.411 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. 100శాతం సబ్సిడీతో మారుమూల ప్రాంత గిరిజనులకు లబ్ధిచేకూర్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తామని పేర్కొన్నారు.

భద్రాద్రిరామయ్య దర్శించుకున్న ట్రైకార్ చైర్మన్

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామిని ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్, అటవీ సంస్థ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య శనివారం దర్శించుకున్నారు. తొలుత వారికి ఆలయ అర్చకులు, వేదపండితులు స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. అనంతరం రామయ్యకు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాహుల్, ట్రైకార్ జీఎం శంకర్‌రావు, అడిషనల్ మేనేజర్ లక్ష్మీప్రసాద్, ఎస్‌వో భాస్కర్, ఈవో రమాదేవి పాల్గొన్నారు.

'పేట'లో భారీ వర్షం

అశ్వారావుపేటలో కురుస్తున్న వర్షం

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 24: మండలంలో శనివారం భారీ వర్షం కురిసింది. రహదారులపై వరద నీరు ప్రవహించింది. డ్రైనేజీలు పొంగిపొర్లాయి.

పాడి పశువుల పెంపకంపై అవగాహన

ఇల్లెందు రూరల్, ఆగస్టు 24: పాడి పశువులు, పెరటి కోళ్ల పెంపకంపై అవగాహన సదస్సును ఎంపీడీవో ధన్‌సింగ్, వెటర్నరీ డాక్టర్ రాజేష్ నిర్వహించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నటరాజ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీఎం దుర్గారావు, ఏపీవో శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏటీఏ జిల్లా ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

దుమ్ముగూడెం, ఆగస్టు 24: ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని ఆర్లగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న తోలెం వెంకటేశ్వర్లును శనివారం జరిగిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఎన్నుకున్నారు. ఏటీఏ జిల్లా ఉపాధ్యక్షుడిగా తోలెం వెంకటేశ్వర్లు ఎన్నిక కావడం పట్ల ఏటీఏ మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసం ఆదినారాయణ, పూనెం రమేశ్, వట్టం శ్రీనివాసరావు, మట్టా వెంకటేశ్వర్లు, సోడి కృష్ణార్జునరావు, మచ్చా బాబూరావు, కొర్సా రాజేశ్, తెల్లం పొద్దయ్య, సోడి రాంబాబు, వర్సా వసంతరావులు హర్షం వ్యక్తం చేశారు.

కరపత్రం ఆవిష్కరణ

ఇల్లెందు రూరల్, ఆగస్టు 24: కార్మిక సమస్యలపై ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5న ఖమ్మంలో ప్రాంతీయ సదస్సు, 27న 'చలో హైదరాబాద్' జరగనున్నాయి. ఈ కార్యక్రమాల ప్రచార కరపత్రాన్ని ఇల్లెందు కొత్త బస్టాండ్ ఏరియాలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు, కొక్కు సారంగపాణి శనివారం ఆవిష్కరించారు. నాయకులు ఆటికం శేఖర్, ఎండి.రహమాన్, ఊకే సీతారాములు, వజ్జ భార్గవ్, కల్తి రాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఇల్లెందు ఏరియా ఆస్పత్రి సందర్శన

ఇల్లెందు రూరల్, ఆగస్టు 24: ఇల్లెందు ఏరియా ఆసుపత్రిని సింగరేణి జీఎం జాన్ ఆనంద్ శనివారం సందర్శించి, రోగులతో మాట్లాడారు. సదుపాయాలను, సమస్యలను తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడారు. డీజీఎం (పర్సనల్) జీవీ మోహన్‌రావు, సెక్యూరిటీ ఆఫీసర్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా ఇవ్వాలి

ఇల్లెందు రూరల్, ఆగస్టు 24: సింగరేణి లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు కూడా వాటా ఇవ్వాలని యాజమాన్యాన్ని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకూబ్ షావలి కోరారు. సోలార్ పవర్ ప్లాంట్ వద్ద శనివారం ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. లాభాల వాటా విషయమై సీఎంతో కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు మాట్లాడాలని డిమాండ్ చేశారు. నాయకులు మూడ్ బాలు, పాయం వెంకన్న, మూడ్ సంజీవ్, రామకృష్ణ, హమీద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత

విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

సారపాక, ఆగస్టు 24: మండలంలోని ఇరవెండిలోని ప్రాథమిక పాఠశాలలో ఐటీసీ సహకారంతో నోట్‌బుక్స్‌ను విద్యార్థులకు శనివారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీసీ సంస్థ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి మండలాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేయాలని కోరారు. అదేవిధంగా సారపాక ప్రధాన సెంటర్‌లో ఐటీసీ పీఎస్‌పీడీ ఆధ్వర్యంలో రూ.90లక్షలతో నిర్మిస్తున్న ఇంటర్నల్ పైపులైను నిర్మాణ పనులకు ఐటీడీఏ పీవో రాహుల్, ఐటీసీ హెచ్‌ఆర్ హెడ్ శ్యామ్‌కిరణ్, అడ్మిన్ మేనేజర్ చెంగల్‌రావుల సమక్షంలో శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో సునీల్‌శర్మ, ఈవో కందిమహేశ్, సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గుర్తింపు సంఘం అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, ఇంగువ రమేశ్, బాదం రమేష్‌రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, భజన సతీష్, భజన ప్రసాద్, మహిమూద్‌పాషా, యూత్ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బెల్లంకొండ వాసుదేవరావు, చక్రవర్తి, మిత్రపక్షాల నాయకులు తాళ్లూరి జగదీశ్వరరావు, ముప్పా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కార్యదర్శిపై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలి

ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీ నాయకులు

ఆళ్లపల్లి, ఆగస్టు 24: మండలంలోని మర్కోడు గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న తాటి నాగరాజుపై ఏసీబీ కేసును ఉపసంహరించుకోవాలని తుడుందెబ్బ ఆధ్వర్యంలో శనివారం ఆళ్లపల్లిలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ పేరుప్రతిష్టలు పొందుతున్న కార్యదర్శిపై స్థానికంగా ఉన్న కొంత మంది గిరిజనేతర ప్రజా ప్రతినిధులు తమ స్వార్థం అతనిని బలి పశువు చేశారన్నారు. కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు కొడెం వెంటేశ్వర్లు, తుడుందెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ వాసం రామకృష్ణ దొర, నాయకులు దారబోయిన రమేశ్, పాయం రమేశ్, వెంకటేశ్వర్లు, రాంమూర్తి, కన్నయ్య, వాసం శ్రీకాంత్, రామయ్య, రవితేజ పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలి

మాట్లాడుతున్న కొమరం సీతరాములు

గుండాల, ఆగస్టు 24: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా నాయకుడు, గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు డిమాండ్ చేశారు. శనివారం యాపలగడ్డ గ్రామంలో జరిగిన ఏఐకేఎంఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, ఇప్పుడు అనేక ఆంక్షలు విధించారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు బచ్చల సారన్న, పెండెకట్ల పెంటన్న, కల్తి మల్లయ్య, వజ్జ ఎర్రయ్య, ఈసం మంగయ్య, పాయం ఎల్లన్న, పూనెం నర్సయ్య, మానాల ఉపేందర్, కల్తి నర్సింహారావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు బాధ్యతగా వ్యవహరించాలి

మాట్లాడుతున్న సీఐ అశోక్‌రెడ్డి

అశ్వాపురం, ఆగస్టు 24: రోడ్డు ప్రమాదాల నివారణకు ఆటోడ్రైవర్లు బాధ్యతతో వ్యవహరించాలని అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం అశ్వాపురం పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆటోడ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు విధిగా ఇన్సూరెన్స్, రోడ్ ట్యాక్స్ చెల్లించాలని, లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి ఆటోలు నడిపితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై తిరుపతిరావు, పోలీస్ సిబ్బంది, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

రహదారి మరమ్మతులు చేపట్టాలి

అశ్వాపురం, ఆగస్టు 24: ఇటీవల కురిసిన వర్షాలకు అమ్మగారిపల్లి నుంచి ఆమెర్డకు వెళ్లే రహదారి మధ్యలో ఉన్న బండిరేవు వాగు వద్ద రోడ్డు మొత్తం కొట్టుకుపోయిందని రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని మాలమహానాడు జిల్లా కార్యదర్శి కాలువ సంసోన్, సహాయ కార్యదర్శి మేకల భాస్కర్ శనివారం మెగా కంపెనీ జీఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్డు కొట్టుకుపోవడం వల్ల రైతులు పొలాలకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి మరమ్మతులు వెంటనే చేపట్టాలని కోరారు.

ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా

ఇల్లెందు రూరల్, ఆగస్టు 24: ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలన్న డిమాండుతో దాని ఎదుట సీపీఎం నాయకులు శనివారం ధర్నా నిర్వహించారు. మండల కార్యదర్శి అబ్దుల్ నబి, నాయకులు తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్‌కుమార్, మన్యం మోహన్‌రావు, మునిగంటి లక్ష్మి, తాళ్ళూరి పద్మ పాల్గొన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు

దుమ్ముగూడెం, ఆగస్టు 24: మండలంలోని ములకపాడులో కల్వర్టు సమీపంలో ఎంపీవో రామకృష్ణ ఆధ్వర్యంలో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగించారు. మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో చికెన్‌షాపుల యజమానులు వ్యర్థాలు అక్కడే పడేయకుండా జాగ్రత్తలు పాటించాలని చికెన్ వ్యాపారులకు సూచించారు. అనంతరం శిథిలావస్థలో ఉన్న రెవెన్యూ భవనాన్ని శుభ్రం చేయించారు.

పాఠశాలల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్‌లో..

మణుగూరు టౌన్, ఆగస్టు 24: మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్యనగర్‌లోగల బ్రైట్ మైండ్స్ ప్లే స్కూ ల్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు శనివారం నిర్వహించారు. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు పోటీ పడ్డారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎక్స్‌లెంట్ హై స్కూల్‌లో...

ఎక్స్‌లెంట్ హై స్కూల్‌లో..

మణుగూరు పట్టణంలోని పైలట్ కాలనీలోని ఎక్స్‌లెంట్ హై స్కూల్‌లో కృష్ణాష్టమి సందర్భంగా ముందస్తూ వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్ ఖాదర్ మాట్లాడుతూ.. దుష్ట రక్షణ, విక్ష రక్షణ కోసం జన్మించిన శ్రీకృష్ణుడి జన్మాష్టమిని ఊరువాడా సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థు నృత్య ప్రదర్శనలు, చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఉట్టి కొట్టే కార్యక్రమం అలరించింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 24: మండలంలోని 11 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఆ శాఖ ఏఈ రావు ఒక ప్రకటనలో తెలిపారు. పెంట్లం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కరపత్రం ఆవిష్కరణ

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 24: విద్యార్థి విజ్ఞాన్ మంథన్ కరపత్రాన్ని జిల్లా సమన్వయకర్త ఆనంద్‌కుమార్ శనివారం మండలంలోని ఎర్రగుంట ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. శాస్త్ర, సాంకేతి రంగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు అక్టోబర్‌లో పరీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. పేర్లను సెప్టెంబర్ 15వ తేదీ నాటికి నమోదు చేసుకోవచ్చన్నారు.

27న దివ్యాంగ ఉపకరణాల శిబిరం

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 24: దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలున్న 18 సంవత్సరాల లోపు పిల్లలకు పరికరాలు/ఉపకరణాల కోసం ఈ నెల 27న కొత్తగూడెం దగ్గర గల ఆనందఖని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(తెలంగాణ స్కూల్)లో శిబిరం ఉంటుందని ఎంఈవో సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైన వారు దీనిని ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు.

రుణమాఫీ దరఖాస్తుల స్వీకరణ

అశ్వారావుపేట రూరల్/టౌన్, ఆగస్టు 24: రేషన్ కార్డులు లేని రైతుల నుంచి పంచాయతీ కార్యదర్శి/గెజిటెడ్ ఆఫీసర్ ధ్రువీకరించిన దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు దీక్ష

చండ్రుగొండ, ఆగస్టు 24: మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, దానికి నిధులు కేటాయించాలన్న డిమాండుతో ఆ సంఘం మండల నాయకులు శనివారం చండ్రుగొండలో మోకాళ్లపై నిలబడి మౌన దీక్ష చేశారు. రామిశెట్టి సైదయ్య, లంకా నరసింహారావు, రంగిశెట్టి రాము, అంచ కృష్ణ, పూసాల లక్ష్మిపతి, రామిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పాడి పశువుల పెంపకంపై అవగాహన

ఇల్లెందు రూరల్, ఆగస్టు 24: పాడి పశువులు, పెరటి కోళ్ల పెంపకంపై అవగాహన సదస్సును ఎంపీడీవో ధన్‌సింగ్, వెటర్నరీ డాక్టర్ రాజేష్ నిర్వహించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నటరాజ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీఎం దుర్గారావు, ఏపీవో శంకర్ పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

టేకులపల్లి, ఆగస్టు 24: కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కేజీబీవీని, ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం పరిశీలించారు. జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశమయ్యారు. సమస్యలను తెలుసుకున్నారు. వీటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకుడు రామ్‌చరణ్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణను వ్యతిరేకించాలని వినతి

చండ్రుగొండ, ఆగస్టు 24: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించాలని కోరుతూ రాజకీయ పార్టీల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు మాలమహానాడు మండల అధ్యక్షుడు బడుగు శంకర్ శనివారం వినతిపత్రాలు ఇచ్చారు. నాయకులు తబళ్ల మంగయ్య, బేతి నాగబాబు, బడుగు గణేష్, పోతురాజు రాజారావు, ఇల్లంగి బాలకృష్ణ, తలారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కలుషిత ఆహారం తిని 12 మందికి అస్వస్థత

పాల్వంచ ఆస్పత్రిలో చికిత్స.. గంట తర్వాత డిశ్చార్జి

పాల్వంచ రూరల్, ఆగస్టు 24 : ఓ శుభకార్యానికి వెళ్లిన 12 మంది కలుషిత ఆహారం తినడంతో అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పాత సూరారంలో శనివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలోని మూడు కుటుంబాల వారు పట్టణ పరిధిలోని గుడిపాడులో శుక్రవారం జరిగిన ఓ శుభకార్యానికి వెళ్లారు. అక్కడ కలుషిత ఆహారంతోపాటు నీరు తాగడంతో శనివారం వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. దీంతో విషయం తెలుసుకున్న మండల పరిషత్ అధికారులు వైద్య బృందాలతో గ్రామానికి వెళ్లి అస్వస్థతకు గురైన 12 మందిని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం గంటసేపటి తర్వాత ఇంటికి పం